RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్నవారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మరిన్ని వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :149 | ఆదివారం సెప్టెంబర్ 20,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5


## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

- భారత్ ఇప్పటివరకు 40 ఒప్పందాలపై సంతకాలు చేసింది; ఇవి యువత, వ్యాపారులు, రైతులు మరియు మహిళలకు కొత్త అవకాశాలను అందిస్తాయి.
- భారతీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా నమ్మకం పెరిగింది.
- ప్రధాని మోదీ వర్చువల్‌గా 51,000 కంటే ఎక్కువ నియామక పత్రాలను పంపిణీ చేశారు.



2లో..

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు



## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన



దిల్లీ విమానాశ్రయంలో చెక్-ఇన్ సమస్యలు, ఇతర నిర్వహణ లోపాల వల్ల పలు విమాన సర్వీసులు ఆలస్యమయ్యాయి . దీంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో ఆందోళన చేపట్టారు. పేజి 2లో

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగించిన సీఎం చంద్రబాబు



రామ్‌నగర్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా విశాఖలోని ఆర్కే బీచ్ తీరంలో సీఎం చంద్రబాబు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో సీఎం మాట్లాడారు. విశాఖ బీచ్‌కు దేశంలోనే మంచి పేరుందని, పర్యాటకులు ఎక్కువగా సాగరతీరానికి వచ్చేందుకు మక్కువ చూపుతారని, అటువంటి బీచ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మీపైనే ఉందని సిబ్బందితో సీఎం అన్నారు.

పేజి 2లో ▶

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా

పేజి 2లో ▶



## కేరళలో చికిత్స ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన పవన్ కల్యాణ్



గన్నవరం: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళలో చికిత్స ముగించుకుని ఏపీకి చేరుకున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ వినాశ్రయంలో ఆయనకు నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పవన్ కల్యాణ్ అక్కడి నుంచి నేరుగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు.

## అట్టహాసంగా ప్రారంభమైన WAPL పోటీలు



2లో..

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలంలో 84 టీఎంసీలు తీసుకున్నామని మంత్రి చెప్పారన్న హరీశ్‌రావు
- కల్వకుర్తికి ఇప్పటివరకు 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని వ్యాఖ్య
- 5 మోటార్లకు గాను 2 మోటార్లే నడుస్తున్నాయని ఆరోపణ
- మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు, తెలంగాణ 216 టీఎంసీలు వినియోగించిందని పేర్కొన్నారు
- 2024-25లో తెలంగాణలో అతి తక్కువ నీటి వినియోగం జరిగిందని వ్యాఖ్య



2లో..

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు



2లో..

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్



2లో..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## మాతృదేశంపై మానవీయ వెలుగులు

నా మేధో వ్యాసంగాలలో నేను చాలావరకు ఒంటరిగానే కృషి చేస్తాను. పూర్వ విద్యార్థుల సంఘాలకు దూరంగా ఉంటాను. వాట్సాప్ గ్రూపులలో చేరడం నాకు ఇష్టం లేదు. ప్రముఖ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఆలోచనా విధానమే నాది కూడా. 'నన్ను సభ్యుడిగా చేర్చుకోవడానికి ఏ క్లబ్ అయితే సిద్ధంగా ఉంటుందో అలాంటి క్లబ్‌లో నేను ఎప్పటికీ చేరను' అని గ్రూచో అన్నాడు. ఢిల్లీలో ఉన్నప్పుడు (1980ల్లో) కొన్ని సంవత్సరాల పాటు పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ (పీయూడీఆర్)కు సన్నిహితంగా మెలిగేవాణ్ణి. ప్రతి శనివారం త్రివేణి కళా సంఘంలో జరిగే పీయూడీఆర్ సమావేశాలకు హాజరవుతుండేవాణ్ణి. పరిశోధక విద్యార్థిగా నాకు లభించే ఉపకార వేతనం నుంచి ఒక స్వల్ప మొత్తాన్ని ఆ హక్కుల సంఘానికి ఇస్తుండేవాణ్ణి. ఒక సందర్భంలో పీయూడీఆర్ ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘంలో సభ్యుడిగా కూడా ఉన్నాను.

ఆ హక్కుల సంఘంలో నేను ఎన్నడూ కీలక కార్యకర్తగా లేను. సహ ప్రయాణికుడిని, సానుభూతిపరుడిని మాత్రమే. పౌరహక్కుల పరిరక్షణలోను, ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంపొందించడంలోనూ పీయూడీఆర్ కృషి పట్ల నాకు అపార గౌరవాభిమానాలు ఉన్నాయి. 1990ల్లో నేను ఢిల్లీ నుంచి బెంగళూరుకు మారాను. దీంతో ఆ హక్కుల సంఘంతో నా సన్నిహిత సంబంధం తెగిపోయింది. ఇటీవల ప్రచురితమైన అంకితా పాండే పుస్తకం 'దీవఌశీఎఱఅస్త్ర ాశ్రీశ్రీఱవం: జఱఱజఱశ్రీ ాఱఎవతీఱవం ాఖ్రఱజఱం ఎ ఱఅ ×అఎఖు' చదివినప్పుడు పీయూడీఆర్‌తో నా సంబంధాలు జ్ఞాపకమొచ్చాయి. ఖశ్రీశ్రీఎ ఖఎ్ఱజఱంఎ'కు ఉదాహరణగా పౌర హక్కుల సంఘాలను ఆమె పేర్కొన్నారు. 'ప్రత్యక్ష, వ్యక్తిగత లేదా భౌతిక ప్రయోజన సంబంధం లేనివారు ఒక అణగారిన వర్గానికి మద్దతుగా చేపట్టే సామూహిక చర్య'గా 'అల్లే యాక్టివిజం'ను ఆమె నిర్వచించారు. భారతదేశ పౌరహక్కుల ఉద్యమాల్లో రెండు విస్తృత ధోరణులు ఉన్నాయని అంకితా పాండే వివరించారు. ఒకటి-- రాజ్యాంగంలో క్రోడీకరించిన పౌరుల హక్కుల రక్షణ కాగా, మరొకటి ప్రజల విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల సాధన.

1970ల్లో కలకత్తా కేంద్రంగా పనిచేసిన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ (ఏపీడీఆర్) స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమ పౌర హక్కుల సంఘం. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న జైలు ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ తొలి పౌరహక్కుల సంఘం విశేష కృషి చేసింది.

కాలక్రమానుసారంగా ఏపీడీఆర్ మొట్టమొదటి హక్కుల సంఘం అయినప్పటికీ విస్తృత కృషి చేసిన హక్కుల సంఘం మాత్రం పీయూడీఆర్ అని చెప్పవచ్చు. పలు దశాబ్దాల పాటు చేసిన కృషిలో దాదాపు 300 నివేదికలను ఈ సంఘం ప్రచురించింది. విచారణలో ఉన్న ఖైదీలపై పోలీసుల క్రౌర్యం, ఎన్‌కౌంటర్ మరణాలు, అసంఘటితరంగ కార్మికుల దుస్థితి, అడవులపై ఆదివాసీల హక్కులకు ఎసరు పెట్టిన చట్టాలు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దళితులపై దురాగతాలు, మతపరమైన మైనారిటీలపై వివక్ష మొదలైన అంశాలపై ఏపీడీఆర్ నివేదికలు పథ నిర్దేశకమైనవి. ఆ నివేదికల్లో అనేకం ఇప్పుడు ఏపీడీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసిన పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) మరో ప్రముఖ హక్కుల సంఘం. న్యాయకోవిదుడు జస్టిస్ వీఎం తార్కుండే సారథ్యంలో ఇది పలు రాష్ట్రాల్లో పనిచేసింది. ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రియాశీలకంగా ఉన్నాయి. మహారాష్ట్రలో క్రియాశీలకంగా ఉన్న కమిటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ వ్యవస్థాపకులలో అస్గర్ అలీ ఇంజినీర్ ఒకరు.

అంకితా పాండే పుస్తకంలోని ఒక అధ్యాయం భారతదేశంలోని పౌరహక్కుల సంఘాల ప్రధాన కార్యాచరణ రూపమైన 'నిజనిర్ధారణ నివేదికల (ఫ్యాక్ట్--ఫైండింగ్ రిపోర్ట్స్)పై దృష్టి సారించింది. హింసను ప్రేరేపించడంలోనూ, తద్వారా పౌరుల భద్రత, రక్షణ, ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడంలోనూ ప్రభుత్వాధికారుల నేరపూరిత బాధ్యతను నిరూపించడానికి ఈ నివేదికలు ప్రయత్నిస్తాయి. ఈ నివేదికలు మూడు ముఖ్యమైన విధులు నిర్వర్తించాయని అంకితా పాండే వివరించారు. మొదటిది-- ప్రజల జ్ఞాపకాలను చట్టపరంగా ఉపయోగపడే ఆధారాలుగా మార్చాయి. నిజ నిర్ధారణ సంఘాలు ప్రజల వాంగ్మూలాలను క్రమబద్ధీకరించి, ధ్రువీకరించి ఒక నివేదిక రూపంలో భద్రపరిచాయి. తద్వారా వాటిని న్యాయస్థానాలు అంగీకరించేలా చేశాయి; రెండోది-- సంఘటనల పూర్వాపరాల చరిత్రను సవివరంగా నమోదు చేయడం; మూడోది-- పోలీసు రికార్డులు, పరిపాలనా పరమైన పత్రాలు, నివేదికలలోని లోపాలను గుర్తించడం, పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తిచూపడం, తద్వారా వాస్తవాలను తారుమారు చేసిన రికార్డులను బయటపెట్టడం.

అధికారిక కథనాలను నిరాకరించి, వాటిలోని అసంగతాలు, పరస్పర వైరుధ్యాలను బహిర్గతం చేసి, తద్వారా ప్రజల, పత్రికల దృష్టిలో వాటి విశ్వసనీయతను ప్రభావదాయకంగా ప్రశ్నించడమే ఈ 'నిజ నిర్ధారణ' నివేదికల లక్ష్యం. ప్రభుత్వం పాల్పడిన తప్పుడు పనులపై అవి వెలుగులు ప్రసరించాయి. ప్రభుత్వాధికారుల పక్షపాతాలు, పాక్షికాభిప్రాయాలను అవి బాహాటపరిచాయి.

ఈ పౌరహక్కుల సంఘాల కార్యకర్తలు అందరూ స్వచ్ఛంద సేవకులే. రాజ్యాంగ స్ఫూర్తితో సముదాత్త ఆశయాల సాధనకు అంకితమై సమాజ శ్రేయస్సుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉదాత్త వ్యక్తులు. విదేశీ, కార్పొరేట్ నిధులు ఏ విధంగానూ తీసుకోరు. సమాజ దురభిప్రాయాలు, ప్రభుత్వాల వ్యతిరేకత నెదుర్కొంటూ అవిరామంగా, అవిశ్రాంతంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకులు. బాహ్య ఒత్తిళ్లతో పాటు ఒక అంతర్గత సవాల్‌ను కూడా వారు ఎదుర్కొన్నారు: రాజ్యం పట్ల విమర్శనాత్మక వైఖరిని పాటిస్తూ అదే సమయంలో రాజకీయ పక్షాల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడం. దీనితో పాటు జెండర్ న్యాయానికి సంబంధించిన ప్రశ్న కూడా వారిని వెంటాడింది. పీయూడీఆర్, ఏపీసీఎల్‌సీ ప్రముఖ కార్యకర్తల్లో పలువురు మహిళలు ఉన్నారు. పౌరులకు వ్యతిరేకంగా రాజ్య వ్యవస్థ పాల్పడుతున్న హింసాత్మక కార్యకలాపాలపైనే హక్కుల సంఘాలు తమ దృష్టిని కేంద్రీకరించాలని వారి పురుష సహచరుల వాదన.. మహిళా కార్యకర్తలు వారితో ఏకీభవించడం లేదు. కుటుంబ జీవిత పరిధిలో చోటు చేసుకుంటున్న హింస గురించి కూడా హక్కుల సంఘాలు పట్టించుకోవాలనేది మహిళా ఉద్యమకారుల వాదన. ప్రజాస్వామిక హక్కుల విస్తృత చట్రంలో ఒక ప్రధాన భాగంగా మహిళా హక్కులను అంతిమంగా హక్కుల సంఘాలు అంగీకరించాయి. పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తున్న వారిలో విద్యావేత్తలు, పాత్రికేయులు, న్యాయవాదులు ప్రధానంగా ఉన్నారని అంకితా పాండే పేర్కొన్నారు. వేతన జీవులు అయిన ఈ మధ్యతరగతి విద్యావంతులు తమ మాతృదేశాన్ని మరింత న్యాయమైన, మానవీయ సమాజంగా రూపొందించేందుకు అంకితమైన ఆదర్శవాదులు. భారత రాజ్య వ్యవస్థ అభియోగాల మేరకు సుదీర్ఘకాలం జైలు నిర్బంధంలో ఉన్న న్యాయవాది, హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్ అభిప్రాయాన్ని పాండే తన పుస్తకంలో ఉటంకించారు: 'నేను జైలులో మూడు సంవత్సరాలు గడిపాను. నా జైలు జీవితం చాలా బాధాకరంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. అయితే నాకంటే దురదృష్టవంతులు చాలామంది ఉన్నారు. వారి దుస్థితికి రోదించాను. నా హృదయం ద్రవించింది. మీరు అటువంటి దుష్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ గురించి మీరు బాధపడడం కష్టం. బాధల్లో ఉన్న ఇతరులకు మీరు సహాయం చేయాల్సి ఉంటుంది.'

కీర్తిశేషుడు సీవీ సుబ్బారావు (1953--94)దీ ఇటువంటి మానవీయ స్వభావమే. పీయూడీఆర్ కార్యకలాపాల్లో ఆయన చాలా సంవత్సరాల పాటు కీలకపాత్ర వహించారు. 1984లో సిక్కుల ఊచకోతపై పీయూడీఆర్ నివేదిక 'హు ఆర్ ది గిల్టీ'తో అంకిత పుస్తకం ప్రారంభమైనా సుబ్బారావు గురించి ఆమె ప్రస్తావించలేదు. ఆ నివేదిక ప్రధాన రచయిత సుబ్బారావే. అంకితా పాండే కథనంలో సుబ్బారావు ప్రస్తావన లేకపోవడాన్ని ఆమె తప్పుగా భావించలేము. ఎందుకంటే ఇతరుల కోసం తాను చేసిన పనిని ఆయన ఎప్పుడూ ఏ విధంగానూ చెప్పుకునేవారు కాదు. పీయూడీఆర్ కృషిలో తన ప్రమేయం గురించిన ప్రస్తావన రావడాన్ని ఆయన నిరాకరించేవారు. సుబ్బారావును ప్రత్యక్షంగా కలిసి, గమనిస్తేనే ఆయన ఎటువంటి ఉదాత్తుడో అర్థమవుతుంది. భారత ప్రజాస్వామ్యానికి ఆయన నిశ్చయంగా ఒక నిజమైన హీరో.చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ అంకితా పాండే పుస్తకం విశిష్టమైనది. పౌరహక్కుల ఉద్యమాన్ని స్థూలంగా సమీక్షించిన విలువైన గ్రంథమది. అంకిత పుస్తకంతో పాటు దివంగత నీలాంజన్ దత్తా పుస్తకం 'సివిల్ లిబర్టీస్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా: ఫ్రమ్ కలోనియల్ టైమ్స్ టు ది ప్రజెంట్'ను కూడా చదవాలి. మీడియా ఉదాసీనత, పోలీసు వ్యవస్థ క్రూరత్వం, న్యాయవ్యవస్థ అలక్ష్యం, మోదీ ప్రభుత్వ క్రియాశీల వ్యతిరేకతతో సహా పలు అపాయాలు ప్రజాస్వామిక ఆలోచనాశీలురు అయిన పౌరులకు వాటిల్లుతున్న ప్రస్తుత సందర్భంలో ఆ రెండు పుస్తకాలకు మరింత ప్రాసంగికత ఉన్నది. పెరుగుతున్న కేంద్రీకృత అధికారం,

ఎడిటర్ చైతన్య

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు,

మొదటి పేజీ తరువాయి

### మూరీ మిక్చర్ బాగుంది..

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు బీచ్ పరిసరాల్లోని చిరు వ్యాపారులను పలకరించారు. ఈ సందర్భంగా మూరీ మిక్చర్, పీనట్ మసాలా తయారు చేసి విక్రయిస్తున్న అట్టాడ నాగమణితో మాట్లాడారు. ఆమె స్వయంగా తయారు చేసిన మూరీ మిక్చర్‌ను సీఎం రుచి చూసి బాగుందని కితాబిచ్చారు. అనంతరం ఆమెకు డబ్బులు ఇచ్చి, కలిసి ఫొటో దిగారు. ఈ సందర్భంగా నాగమణి తన వ్యక్తిగత పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకున్నట్లు, ప్రస్తుతం తనకు స్థిరమైన ఆదాయం, ఆధారం లేదని తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న సీఎం ఒంటరి మహిళగా ఆమెకు పింఛను అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి బీచ్‌లోకి రాగానే శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌తో మాట్లాడారు. బీచ్‌లో పారిశుధ్య నిర్వహణ ఎలా కొనసాగుతోంది? వినాయక నిమజ్జనాలు ఎక్కువగా జరిగే సమయంలో వ్యర్థాలు ఎంత సమయంలో, ఏ విధంగా తొలగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దీనికి గోవింద్ సమాధానమిస్తూ జీవీఎంసీ కమిషనర్ నిరంతరం పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని, రాత్రి ఒంటిగంట వరకు నిమజ్జనాలు జరిగినా ఉదయం ఆరు గంటలకల్లా బీచ్‌ను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని వివరించారు. మూడు షిఫ్టుల్లో మొత్తం 42 మంది కార్మికులు విధులు నిర్వహిస్తూ, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంకు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన WAPL పోటీలు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: మంగళగిరి స్టేడియంలో ఉమెన్ ఏపీఎల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉమెన్ ఏపీఎల్ ట్రోఫీని నారా బ్రాహ్మణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తోపాటు విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్, గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సినీ నటి స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు. హేమచంద్ర, గీతామాధురి పాటలతో అలరించారు.

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్

మొదటి పేజీ తరువాయి

దానం నాగేందర్ విషయంలో కోర్టు తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. "పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్. తెదేపాలో గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, కాంగ్రెస్‌లో గెలిచిన సబితను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రులను చేశారు. ప్రభుత్వాలను పడగొట్టి.. పార్టీలను చీల్చిన చరిత్ర భాజపాది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా నాశనం చేస్తోంది" అని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు

మొదటి పేజీ తరువాయి

ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి(జుతీతీఖఝశ్రీశ్రీఱ)లో భూముల సర్వే మరో మలుపు తిరిగింది. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని 325 సర్వే నెంబరులో 388 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే, ఈ భూముల్లో తమకూ వాటా ఉందంటూ శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. 388 ఎకరాల్లో ఎర్రవల్లి గ్రామస్థులకు 250 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమిలో తమకూ హక్కులు ఉన్నాయని వెంకటాపూర్ వాసులు చెబుతున్నారు. కాస్రా, సిత్వార్ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, సిబ్బంది చేసిన తప్పిదాల కారణంగానే భూ రికార్డుల్లో మార్పులు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తమకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

జన్వాడ ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

రైతులకు నోటీసులు ఇస్తున్న అధికారులు

ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించగా.. ఇవాళ 50మంది రైతులకు జారీ చేశారు. సర్వే నెంబరు 325లో ఈనెల 21 నుంచి 4 విడతల్లో సర్వే కొనసాగనుంది. 21వ తేదీన రైతులు భూమి వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని నోటీసులో పేర్కొన్నారు.

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!




దిల్లీ: కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. దిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.

పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

మొదటి పేజీ తరువాయి

భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ (గావీ వీశీఎఱ) తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యనించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు 51 వేల కంటే ఎక్కువ నియామక పత్రాలను జారీ చేశారు.

'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు

మొదటి పేజీ తరువాయి

హుబ్బళ్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ (శనివారం) ఆయన కర్ణాటకలోని హుబ్బళ్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బళ్లిలోని హోటల్‌కు చేరుకున్నారు.

అక్కడ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహా మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ.. ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు.

## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

శనివారం ఉదయం దిల్లీ నుంచి బయల్దేరాల్సిన నాలుగు దేశీయ, ఓ అంతర్జాతీయ విమానాలు ఆలస్యమయ్యాయి. దీనివల్ల వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రభావితమయ్యారు. టెర్మినల్ 1లో చెక్-ఇన్ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో కొన్ని గంటల పాటు చెక్-ఇన్ ప్రక్రియకు అంతరాయం కలిగిందని అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి స్పైస్‌జెట్ (ాజూఱఎవజీవ్) ఎయిర్‌లైన్స్ క్షమాపణలు

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కృష్ణా జలాల్లో మన వాటా వాడుకోవడంలో తెలంగాణ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఈ ఏడాది శ్రీశైలంలో ఇప్పటికే 84 టీఎంసీలు తీసుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. కల్వకుర్తికి ఇప్పటి వరకు కేవలం 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి.. 84 టీఎంసీలు అని చెప్పారు. కల్వకుర్తికి నీళ్లు ఎత్తిపోసే.. 5 మోటార్లకు గాను కేవలం 2 మోటార్లు నడుపుతున్నారు. 2024, 2025లో కృష్ణానదిలో అత్యధిక నీళ్లు వాడుకున్నామని మంత్రి ప్రకటించారు. కానీ, ఈ మూడేళ్లలో తెలంగాణ అతి తక్కువ వాడుకున్నట్టు కేఆర్ఎంబీ లెక్కలు చెబుతున్నాయి. ఈ మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు వాడితే.. తెలంగాణ కేవలం 216 టీఎంసీలు వాడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత అతితక్కువ వినియోగం 2024-25లో జరిగింది. నీళ్లుండి, మోటార్లు ఉండి, వ్యవస్థ ఉండి నడపలేకపోవడమంటే.. ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండకు నీళ్లు తరలించుకుపోతోంది?ణ్ణ అని హరీశ్‌రావు ఆరోపించారు.

## 'ఇండియా పోస్ట్' పేరిట గిఫ్ట్‌ల ప్రచారం నిజమేనా?




భారతీయ తపాలా శాఖ'డాక్ సేవా గిఫ్ట్స్' అనే పథకం పేరిట గిఫ్ట్‌లను పంపిణీ చేస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పందించింది. ఆ క్లెయిమ్ పూర్తి అవాస్తవమని తేల్చి చెబుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. డాక్ సేవా గిఫ్ట్స్ అనే పేరుతో ఉన్న ఏవైనా బహుమతులు, రివార్డులు, లక్కీడ్రా పథకాలతో ఇండియా పోస్టుకు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేసింది.

ప్రజలు అనుమానాస్పద వెబ్‌సైట్‌లు, లింక్‌లపై క్లిక్ చేయొద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది. అలాగే, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఆధార్ నంబర్ వివరాలను ఎవరితోనూ షేర్ చేయొద్దని సూచించింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా అనుమానాస్పద సమాచారం (లింక్‌లు, మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలు) గుర్తిస్తే వెంటనే పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ వాట్సాప్ నంబర్ 8799711259, ఈ-మెయిల్ ఝఖ్‌ఎష్ట్రవఎఎఏజూఱఎ.స్త్రశీజ.ఱఅ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరింది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఆదివారం సెప్టెంబర్ 20,2026

# జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 17 జన తెలంగాణ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో జానపద కళాకారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలిపారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులకు వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం చాలా శుభసూచకమని అన్నారు. కళాకారులకు ప్రభుత్వ నుండి వచ్చే ఇన్సూరెన్స్ లో తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తుందని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి పేద కళాకారులను గుర్తింపు నివ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పి రవి మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

3స్మార్ట్ రేషన్ కార్డులతో
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి...
దర్గా కరుణాకర్




ప్రకాష్ నగర్ డివిజన్
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

కూకట్పల్లి సెప్టెంబర్ 19 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశం పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని
ప్రకాష్ నగర్ లోని
905 రేషన్ డీలర్
సుబ్రహ్మణ్యం
రేషన్
షాప్ లో
డివిజన్ అధ్యక్షులు
దర్గా కరుణాకర్
రేషన్ కార్డ్
లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు,
దర్గా కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు,
స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రయోజనాలు మరింత పారదర్శకంగా సులభంగా అందే అవకాశం ఉంటుందన్నారు,
అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు,
స్మార్ట్ రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ అధ్యక్షులు పర్వేజ్, కాంగ్రెస్ యువ నాయకులు రాఘవ, ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు

# టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో 71,011 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19, జన తెలంగాణ**

**ప్రజాపాలనలో 32 నెలలు**
**టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో 71,011**
**డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు**
**చేశామన్నారు**
**విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి**
**రూ.828.99 కోట్ల వ్యయం**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజాపాలనలో భాగంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) విస్తృత స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది.

ఈ క్రమంలో 2023 డిసెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు గల 32 నెలల కాలంలో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 71,011 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) ఏర్పాటు చేయగా, ఇందుకు రూ.828.99 కోట్లు వ్యయం చేయబడింది.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ డిమాండ్ నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, వినియోగదారులకు నాణ్యమైన మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ డీటీఆర్‌ల ఏర్పాటు చేపట్టబడింది. కొత్త కనెక్షన్లు, లోడ్ పెరుగుదల, పట్టణీకరణ, పారిశ్రామిక విస్తరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు.



### రైతులకు ప్రయోజనాలు

కొత్త డీటీఆర్‌ల ఏర్పాటు వల్ల ఇప్పటికే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం తగ్గింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్లు, లో-వోల్టేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. వ్యవసాయ పంపుసెట్లకు మెరుగైన విద్యుత్ సరఫరా అందడంతో సాగునీటి అవసరాలు సకాలంలో తీర్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. మోటార్లు తరచూ కాలిపోవడం, మరమ్మతుల ఖర్చులు పెరగడం వంటి సమస్యలు కూడా తగ్గాయి.

### గృహ వినియోగదారులకు ప్రయోజనాలు

కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు పట్టణ విస్తరణకు అనుగుణంగా డీటీఆర్‌ల సంఖ్య పెరగడం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపడింది. లో-వోల్టేజ్, తరచూ ట్రిప్పింగ్, ఓవర్‌లోడింగ్ సమస్యలు తగ్గి స్థిరమైన వోల్టేజ్‌తో విద్యుత్ అందుతోంది. దీంతో గృహోపకరణాల పనితీరు మెరుగుపడటంతో పాటు అవి దెబ్బతినే ప్రమాదం కూడా తగ్గింది.

### వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు ప్రయోజనాలు

పట్టణాలు, ఐటీ కారిడార్లు, పరిశ్రమలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు మరియు వాణిజ్య సముదాయాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. అధిక సామర్థ్యం గల డీటీఆర్‌ల ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా మరింత విశ్వసనీయంగా మారి, ఓవర్‌లోడ్ కారణంగా సంభవించే అంతరాయాలు తగ్గాయి.

### విద్యుత్ పంపిణీ వ్యవస్థకు బలోపేతం

డీటీఆర్‌ల విస్తృత స్థాయి ఏర్పాటు ద్వారా ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌కు అనుసంధానమైన వినియోగదారుల సంఖ్య తగ్గి, విద్యుత్ సరఫరా విశ్వసనీయత పెరిగింది. లోపాలు సంభవించినప్పుడు ప్రభావిత ప్రాంతాల పరిధి తగ్గి, సేవల పునరుద్ధరణ వేగవంతమవుతోంది. అదేవిధంగా భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం కూడా పెరిగింది.

### ఉద్యోగుల కృషికి నిదర్శనం

ఈ విజయాల వెనుక టీజీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, అధికారులు, లైన్‌మెన్లు, ఆర్టిజన్లు మరియు సాంకేతిక సిబ్బంది అంకితభావంతో పనిచేయడం ప్రధాన కారణం. ఎండలు, వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు వారు నిరంతరం కృషి చేస్తున్నారు.

### ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలే లక్ష్యం

భవిష్యత్తులో కూడా పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు మరియు సబ్‌స్టేషన్ల ఏర్పాటు, సామర్థ్య పెంపు పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ తెలిపింది.

రైతులు, గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులందరికీ నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొంది. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు లేదా అత్యవసర సేవల కోసం వినియోగదారులు 24 గంటల టోల్‌ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని టీజీఎస్పీడీసీఎల్ వెల్లడించింది.

# సమ్మె నోటీసు ఉపసంహరించుకున్న ట్యాంకర్ అసోసియేషన్

**ఎండీ హామీతో సమ్మె నిర్ణయం**
**విరమించుకున్నాం**
**ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో**
**పెట్టుకుని సేవలు యథావిధిగా కొనసాగిస్తాం**
**ట్యాంకర్ ఓనర్ అసోసియేషన్ల అధ్యక్షులు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 19 జన తెలంగాణ**

హైదరాబాద్‌లో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు, ట్యాంకర్ రేట్ల పెంపునకు సంబంధించిన డిమాండ్‌పై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ట్యాంకర్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఎండీ ఇచ్చిన హామీ నేపథ్యంలో ప్రతిపాదిత సమ్మె నిర్ణయాన్ని విరమించుకుని, ట్యాంకర్ సేవలను యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.శనివారం మూడు ట్యాంకర్ ఓనర్ అసోసియేషన్ల అధ్యక్షులు జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ట్యాంకర్ల నిర్వహణ వ్యయం పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం చెల్లిస్తున్న రేట్లను సవరించాలని ఇప్పటికే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.తమ వినతిపై ఎండీ సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ల అధ్యక్షులు తెలిపారు. ట్యాంకర్ రేట్ల పెంపు ప్రతిపాదనను తదుపరి బోర్డు సమావేశంలో చర్చించి అవసరమైన ఆమోద ప్రక్రియ చేపడతామని, తుది నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సి ఉన్నందున ఈ అంశాన్ని బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎండీ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.నిన్నటివరకూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి.. ఇతర ఉన్నతాధికారులు బిజీగా ఉన్నారని, వీలైనంత త్వరగా ప్రభుత్వ దృష్టికి ట్యాంకర్ నిర్వాహకుల సమస్యను ప్రత్యేకంగా వివరించి రేట్ల సవరణకు కృషి చేస్తామని ఎండీ తెలిపినట్లు చెప్పారు.మా సమస్యలపై ఎండీ అశోక్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చారని.. తాగునీరు అత్యవసర ప్రజా అవసరం కావడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం మా ఉద్దేశం కాదని అన్నారు. ఎండీ గారి హామీని గౌరవిస్తూ సమ్మె నిర్ణయాన్ని విరమించుకుంటున్నాం. ట్యాంకర్ సేవలను యథావిధిగా కొనసాగిస్తూ జలమండలికి పూర్తి సహకారం అందిస్తాం. ప్రభుత్వం కూడా మా న్యాయమైన విజ్ఞప్తిని సానుకూలంగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడులు పేర్కొన్నారు.ట్యాంకర్ నిర్వాహకుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి, తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి అసోసియేషన్ల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జివిజి నాయుడు అధ్యక్షుడు, సంపత్ రావు ఉపాధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ వాటర్ ట్యాంకర్స్ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అక్బర్ హుస్సేన్ అధ్యక్షుడు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ వాటర్ ట్యాంకర్ ఓనర్స్ యూనియన్, ఇమ్రాన్ ఖాన్ కార్యదర్శి, స్టేట్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఆపరేటర్స్ అసోసియేషన్ లతో పాటు యూనియన్ల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు(ఔుతీఖఅస్త్రుశ్రీ ూాఅతీజూశీతీ)కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి(=వఋుత్ష్ట =వఎఎ) 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.



## గణేష్ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు

**కూకట్పల్లి సెప్టెంబర్ 19 జన తెలంగాణ**

**వినాయక చవితి సందర్భంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు**
**నిర్వహించిన బండి రమేష్**




కూకట్‌పల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వసంత్ నగర్, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్, కైతలాపూర్, రాఘవేంద్ర నగర్, ఆంజనేయ నగర్, మూసాపేట్ ప్రాంతాల్లోని గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని బండి రమేష్ గణనాథుని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

====================

**చ జూబ్లీహిల్స్‌లో ఓ వినియోగదారుడికి రూ.20 వేల జరిమానా**

**హైదరాబాద్ సెప్టెంబర్ 19 జన తెలంగాణ**

జలమండలి తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టిన చర్యలను మరింత ముమ్మరం చేసింది.



జూబ్లీహిల్స్ రోడ్ నెం.23లోని 8-2-293/82/ూ/350 చిరునామాలో పూర్ణిమ (జూచీ చీశీ. 061108905) అనే వినియోగదారు తాగునీటిని ఫ్లోర్ క్లీనింగ్‌కు వినియోగిస్తూ దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. దీంతో సంబంధిత వినియోగదారుకు రూ.20,000 జరిమానా విధించి వసూలు చేశారు.

తాగునీరు అత్యంత విలువైన వనరు కావడంతో ప్రజలు దానిని బాధ్యతాయుతంగా వినియోగించాలని, వృథా చేయవద్దని జలమండలి విజ్ఞప్తి చేసింది. తాగునీటిని ఇతర అవసరాలకు దుర్వినియోగం చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.తాగునీటి దుర్వినియోగం మీ దృష్టికి వస్తే, సంబంధిత వివరాలను జలమండలి వాట్సాప్ నంబర్: o91 99499 30003కు పంపించాలని ప్రజలకు సూచించింది.

## ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ విజయరమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మరుగునపడిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింధూర స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి సంస్థలు పేద కళాకారులను వాళ్ళ ప్రతిభను గుర్తించేలా ముందుకు రావాలని పేద కళాకారులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ప్రత్యేక కళాకారులకి ఇన్సూరెన్స్ తప్పుగా చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రావుల చైతన్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు
1

# పేద కళాకారులను గుర్తించాలి


**ప్రభుత్వ విప్ విజయ రమణారావు**

**పెద్దపల్లి సెప్టెంబర్ 23 జన తెలంగాణ**

సింధూరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ విజయరమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి కళాకారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లాలో మరుగునపడిన కళాకారులు ఎందరో ఉన్నారని వారిని ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సింధూర స్వచ్ఛంద సేవా సంస్థ లాంటి సంస్థలు పేద కళాకారులను వాళ్ళ ప్రతిభను గుర్తించేలా ముందుకు రావాలని పేద కళాకారులను గత ప్రభుత్వం మోసం చేసిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కళాకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ప్రత్యేక కళాకారులకి ఇన్సూరెన్స్ తప్పుగా చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రావుల చైతన్య పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పెళ్లయిన 18 రోజులకే.. బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

ఘట్‌కేసర్: వరకట్న వేధింపులు తాళలేక పెళ్లయిన 18 రోజులకే నవ వధువు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూదన్ రెడ్డి కుమార్తె పల్లవి(20) ఘట్‌కేసర్ మండలం ఘనపూర్‌లో కేపీఆర్ఐటీ కళాశాలలో బీటెక్ మూడో ఏడాది చదువుతోంది. ఈ ఏడాది ఆగస్టు 30న చైతన్యపురి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న శ్రీకాంత్ రెడ్డితో వివాహం జరిగింది. పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం భర్త నుంచి శారీరకంగా, మానసికంగా వేధింపులు మొదలయ్యాయి. దీంతో అవి భరించలేక తాను చదువుతున్న కళాశాల భవనం మూడో అంతస్తుపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆమె తల్లి సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు విచారణ చేస్తున్నారు.



RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 20,2026

# ఓల్డ్ ఆల్వాల్ నుంచి ఇంగ్లాండ్ క్రికెట్‌లో నంబర్ వన్ వరకు!

**34 వికెట్లతో సూర్య పూడిపెద్ది ఘనత**

ఓల్డ్ ఆల్వాల్‌కు చెందిన శ్రీ సూర్య పూడిపెద్ది తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో ఇంగ్లాండ్ క్రికెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతిష్ఠాత్మక నార్త్ స్టాఫోర్డ్‌షైర్ -- సౌత్ చెషైర్ ప్రీమియర్ లీగ్లో ఈ సీజన్‌లో 34 వికెట్లతో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం విశేష ఘనతగా నిలిచింది.

సూర్య పూడిపెద్ది, డాక్టర్ పి.వి.ఎల్. ప్రియాంక గారి భర్త, పేరి కుటుంబానికి అల్లుడిగా ఉండటంతో పాటు, శ్రీ అయ్యాగారి వాసు గారి మేనల్లుడు కూడా. కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూ, తన క్రీడా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.

**34 వికెట్లతో అగ్రస్థానం**

ఈ సీజన్‌లో సూర్య మొత్తం 120 ఓవర్లు బౌలింగ్ చేసి 22 మెయిడిన్ ఓవర్లు వేశారు. మొత్తం 34 వికెట్లు పడగొట్టి బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

ఆయన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 6 వికెట్లు 38 పరుగులు. అంతేకాకుండా ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు సాధించే ఘనతను రెండుసార్లు నమోదు చేశారు. సూర్య బౌలింగ్‌లో ఓవర్‌కు సగటున 3.67 పరుగులు మాత్రమే ఇచ్చారు. బౌలింగ్ సగటు 12.94గా నమోదైంది. ముఖ్యంగా రెండో స్థానంలో ఉన్న బౌలర్ కంటే 8 వికెట్లు ఎక్కువగా సాధించడం ఆయన అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనంగా నిలిచింది.

క్రికెట్‌లో ఒక బౌలర్ విజయాన్ని కేవలం వికెట్ల సంఖ్యతో మాత్రమే కొలవలేం. నిరంతర ప్రదర్శన, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఓర్పు, పట్టుదల, సరైన ప్రదేశంలో బంతిని సంధించే సామర్థ్యం, జట్టు కోసం ఆడే తత్వం వంటి అనేక అంశాలు ఒక ఆటగాడి విజయానికి కారణమవుతాయి. సూర్య ప్రదర్శనలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**ఘనమైన క్రికెట్ చరిత్రలో సూర్యకు గుర్తింపు**

స్టాఫోర్డ్‌షైర్ క్రికెట్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అనేకమంది ప్రతిభావంతులైన క్రికెటర్లు ఈ ప్రాంత క్రికెట్‌తో అనుబంధం



కలిగి ఉన్నారు. భారత క్రికెట్ దిగ్గజం దిలీప్ వెంగ్‌సర్కార్తో పాటు ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు ప్రముఖ క్రికెటర్లు, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఈ క్రికెట్ సంప్రదాయంలో భాగమయ్యారు.

అలాంటి చారిత్రక క్రికెట్ వాతావరణంలో మన సూర్య నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ప్రత్యేకమైన గర్వకారణం.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి తన క్రికెట్ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో అగ్రస్థానానికి చేరుకోవడం సూర్య ప్రతిభకు నిదర్శనం. ప్రతిభకు భౌగోళిక సరిహద్దులు ఉండవని ఆయన విజయ ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది.

**కృషి, పట్టుదలే విజయానికి పునాది**

సూర్య సాధించిన ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదు. దీని వెనుక ఎన్నో గంటల సాధన, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆటపై ప్రేమ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తన సామర్థ్యంపై నమ్మకం ఉన్నాయి.

ఒక క్రీడాకారుడు తన ప్రతిభను విదేశీ క్రికెట్ వాతావరణంలో నిరూపించుకోవడం అంత సులభమైన విషయం కాదు. కొత్త వాతావరణం, భిన్నమైన క్రికెట్ పరిస్థితులు, గట్టి పోటీని ఎదుర్కొంటూ తన బౌలింగ్‌తో అగ్రస్థానాన్ని సాధించడం సూర్యకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది.

**కుటుంబానికి గర్వకారణం**

సూర్య సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం స్థానికంగా కూడా గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నారు.

"సూర్యా... ఇది నీ ప్రయాణానికి ముగింపు కాదు; మరిన్ని విజయాలకు ఇది ఒక అందమైన ప్రారంభం. నీ ప్రతిభ మరింత ఉన్నత స్థాయికి చేరి, భవిష్యత్తులో మరెన్నో వికెట్లు, మరెన్నో రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి ప్రారంభమైన ఈ విజయ ప్రయాణం ఇంగ్లాండ్‌లో నంబర్ వన్ బౌలర్ స్థాయికి చేరడం నిజంగా స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబానికి, ఓల్డ్ ఆల్వాల్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

హృదయపూర్వక అభినందనలు సూర్య

నీ బౌలింగ్ విజయ పరంపర కొనసాగాలి... మరిన్ని ఘనతలు సాధించాలి... మనందరికీ మరింత గర్వకారణంగా నిలవాలి!

# యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ

**ఏవియేషన్ శిక్షణకు టీజీఎస్ఏఏతో సాంకేతిక విద్యాశాఖ కీలక ఒప్పందం.**

రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్ పోర్ట్ లోని తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ (౧+ూాూా)తో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు సమక్షంలో శనివారం కీలక ఒప్పందం జరిగింది. కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎంఈ శిక్షణకు పరిశ్రమ ఆధారిత అనుభవం: ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీ+ూ)లో నిర్వహించే మూడేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్(ూవీజు) ట్రైనింగ్ డిప్లొమా ప్రోగ్రామ్ కు మరింత ప్రాక్టికల్, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు సైద్ధాంతిక విద్యతో పాటు ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, విమానాల పరిచయం, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై శిక్షణ, చివరి ఏడాదిలో పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కల్పించనున్నారు.

2,100 గంటల ప్రాక్టికల్ శిక్షణ: మొదటి రెండు సంవత్సరాల్లో జెఎన్జీపీ /టీజీసా ఆధ్వర్యంలో థియరీ, ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యామిలియరైజేషన్,



సిస్టమ్స్ ట్రైనింగ్ అందిస్తారు. చివరి ఏడాదిలో టీజీసాలో ఒక సంవత్సరం పాటు 2,100 గంటల ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్/ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అందించడం ఈ వీశీఖలోని ప్రధాన ప్రత్యేకత.

విమానయాన పరిశ్రమతో ప్రత్యక్ష అనుసంధానం:

టీజీసా అనుభవజ్ఞులైన శిక్షకులను అందించడంతో పాటు, ప్రాక్టికల్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, ప్రత్యేక విమానాల యాక్సెస్, విమాన నిర్వహణపై ప్రాక్టికల్ ఎక్స్ పోజర్, మెయింటెనెన్స్ ఏరియాలో పని అనుభవాన్ని అందించనుంది. దీంతో విద్యార్థులకు ఎయిర్‌లైన్స్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లు, వీ=ాలు, ఏరోనాటికల్ తయారీ, ఏరోస్పేస్ రంగాలపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమ అనుభవం పొందే అవకాశం ఏర్పడుతుంది.

ఏవియేషన్ సేఫ్టీకి ప్రాధాన్యత: విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తప్పనిసరి సేఫ్టీ అండ్ సెక్యూరిటీ బ్రీఫింగ్స్ నిర్వహించడంతో పాటు ఏఏఐ , బీసీఏఎస్ సంబంధిత నిబంధనలను పాటించేలా శిక్షణ అందించనున్నారు. నైపుణ్యంతో కూడిన యువతకు బలమైన పునాది: ఈ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను విమానయాన పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానంతో పాటు వాస్తవ విమాన నిర్వహణ వాతావరణంలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుంది. నిర్దేశిత శిక్షణ గంటలను పూర్తి చేసి, 90 శాతం హాజరు, అవసరమైన పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేయనున్నారు.

ఐదేళ్ల పాటు అమల్లో ఎంఓయూ మౌ

ఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఒప్పందాన్ని పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. తెలంగాణ యువతకు విమానయాన రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

**సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత**
**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ**
**త్వరలో కరువు మండలాల ప్రకటన**
**రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**513 మండలాల్లో కరువు ఛాయలు**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై



క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

**ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం**

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ూావీూ) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు**

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..**
**ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**అత్యవసర పరిస్థితులకు వేగంగా స్పందించాలి: సీఎస్ సంజయ్ జాజు**

సెప్టెంబర్ 19: రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.

వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, భారీ వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు

# నాచారంలో ఆకట్టుకుంటున్న పర్యావరణహిత గణనాథుడు..

**ఇస్తారాకు కప్పులతో 15 అడుగుల వినాయకుడు..**



వినాయక చవితి సందర్భంగా నాచారం పరిధిలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాబానగర్‌లోని సూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన పర్యావరణహిత వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసి ప్రతిష్ఠించారు. సుమారు వెయ్యి ఇస్తారాకు కప్పులతో రూపొందించిన ఈ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కళాకారుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా తామే స్వయంగా పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పేపర్ స్ట్రాలు, రూబిక్స్ క్యూబ్స్, చెక్క స్టిక్స్, మట్టి ప్రమిదలు, పేపర్ టీ కప్పులు, బిస్కెట్ కోన్స్, దారం, న్యూస్ పేపర్లతో వినూత్న విగ్రహాలను రూపొందించినట్లు చెప్పారు. చంద్రయాన్ స్ఫూర్తితోనూ ప్రత్యేక థీమ్‌తో విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల అనంతరం పర్యావరణహిత పద్ధతిలో వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మల్లాపూర్ లో వైభవంగా వినాయక చవితి వేడుకలు..





మల్లాపూర్ పరిధిలోని ఏకదంతా వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షుడు అచ్చుగౌని దినేష్ గౌడ్ నేతృత్వంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొలి రోజు నుంచే స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు గణనాథుడిని దర్శించుకుంటున్నారు. వేడుకల్లో భాగంగా మండప ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి మల్లాపూర్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అచ్చుగౌని దినేష్ గౌడ్ మాట్లాడుతూ, లంబోదరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరూ కలసికట్టుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. మండప ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక గీతాలతో మారుమోగుతోంది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భరత్, సందీప్, చరణ్, పృథ్వి, నీలేష్, సునీల్, ఆశిష్, అంచల్, వెంకటేష్, లక్కీతో పాటు పలువురు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను మోసం చేసిన బీఆర్ఎస్: హెచ్ఆర్ మోహన్..

**దళితులకు రాజకీయ, సామాజిక గౌరవం కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ మోసం చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి హెచ్ఆర్ మోహన్ ఆరోపించారు. నాచారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో డిప్యూటీ సీఎం, మంత్రి పదవుల విషయంలో రాజయ్య, కడియం శ్రీహరి తదితర దళిత నేతలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు రాజకీయంగా ప్రాధాన్యత లభిస్తోందని హెచ్ఆర్

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 20,2026

# ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో స్వచ్ఛ గ్రామాల నిర్మాణం

- ఎంపీడీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం





స్వచ్ఛత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని భావుపేట గ్రామంలో శనివారం భారీ శ్రమదానం, స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ ఆదేశాల మేరకు ఎంపీడీఓ విజయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.భావుపేట ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన శ్రమదానంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు, శ్రమదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామాలను పరిశు భ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు.జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్, సర్పంచ్, ఎంపీఓ గణపతి, ఏపీఓ అనిత, ఈసీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ప్రతినిధి సంపత్ కుమార్, మహిళలు, పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాపురంలో ఎస్.ఐ.ఆర్ హియరింగ్‌పై గ్రామసభ

- 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహణ హాజరైన అధికారులు గ్రామస్థులు



నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మహమ్మదాపురం గ్రామంలో 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్ హియరింగ్‌కు సంబంధించిన గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో నిర్వహించిన ఈ గ్రామసభకు అధికారులు సంబంధిత సిబ్బంది గ్రామస్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్ హియరింగ్‌కు సంబంధించిన అంశాలను గ్రామస్థులకు వివరించారు. సంబంధిత ప్రక్రియలో భాగంగా గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు సూచనలు అభిప్రాయాలను స్వీకరించారు. ఓటర్ల జాబితా అర్హతలు నమోదైన వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామసభలో పాల్గొన్న అధికారులు ప్రజల సందేహాలను విని వారి నుంచి వచ్చిన అభ్యంతరాలు మరియు సూచనలను నమోదు చేసుకున్నారు.ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.గ్రామస్థులు కూడా గ్రామసభలో చురుకుగా పాల్గొని తమకు సంబంధించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా పరిశీలించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మహమ్మదాపురం గ్రామంలోని 326, 327 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించిన ఈ గ్రామసభ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.సంబంధిత అధికారులు సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబీ ప్రతిపాదనకు బ్రేక్..
# ఆర్‌యూబీపై సర్వేకు శ్రీకారం

- 400 కుటుంబాలకు ఊరట.. ఇళ్లకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయ మార్గంపై కసరత్తు



ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, హైదర్ నగర్ ప్రాంతాల మీదుగా ఓల్డ్ మల్కాజిగిరి మెయిన్ రోడ్డు నుంచి అప్పర్‌గూడ మెయిన్ రోడ్డు వరకు ప్రతిపాదించిన ఆర్ఓబీ నిర్మాణంతో సుమారు 400 కుటుంబాల నివాసాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.
బాధిత కుటుంబాల అభ్యంతరాల నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలి ని కలిసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రైల్వే, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.
ఆర్ఓబీ నిర్మాణం వల్ల నివాస ప్రాంతాలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయంగా ఆర్‌యూబీ నిర్మాణాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. దీంతో హైదర్ నగర్ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.
బాధిత కుటుంబాల ఇళ్లకు నష్టం కలగకుండా చిన్నచిన్న మార్పులు, చేర్పులతో ఆర్‌యూబీ నిర్మాణానికి అనుకూలమైన మార్గాన్ని పరిశీలిస్తున్నారు. సమస్యపై స్పందించి అధికారులతో సమన్వయం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పరశురాం రెడ్డి, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎస్.పీ. నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాములు, శ్రీకాంత్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



మోరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవ -- 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛ భారత్ అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత, పరిసరాల స్వచ్ఛత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజం, వార్డు సభ్యులు కొక్కుల గణేష్, కే. తిరుపతి, సంకోజి శారద శేఖర్, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో గోలి శ్రీనివాసరెడ్డి జోరు

- కపటం లేని మహారాజుగా గోలి శ్రీనివాసరెడ్డి
- శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుంజుకున్న బిఆర్ఎస్ పార్టీ కలిసి వస్తున్న యువత,వచ్చే ఎన్నికలకు సిద్ధమైన కార్యకర్తలు
- రాష్ట్ర రాజకీయాలకే కెసిఆర్ అడుగుజాడలో ముందడుగు



రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చేయడమే కాకుండా,కల్వకుర్తి నియోజకవర్గంలో తన లెవెల్ లో బిఆర్ఎస్ పార్టీ ని బలోపేతం చేస్తున్న, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గా గోలి శ్రీనివాసరెడ్డికి ఎనలేని ప్రజాదరణ లభిస్తుందని చెప్పుకోవచ్చు,ఆయనకు మండల స్థాయి సీనియర్ నాయకులు,యువ కార్యకర్తల మద్దతు అభిమానం ఎక్కువ ఉండటం ఆయన నాయకత్వానికి చిహ్నమని చాలామంది అభిప్రాయపడుతున్నారు, రాబోయే రోజులలో కల్వకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చూడాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు, ప్రస్తుతం ఉన్న అధికార పార్టీపై ప్రజలలో అసంతృప్తి ఎక్కువ రావడంతో గోలి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు, ఆపద అన్నవారికి తమ వంతు సేవ చేయటం, పదవులు లేకున్నా పనులు చేసి పెడుతూ, తోటి వారినే కాకుండా గ్రామస్థాయి కార్యకర్తలకు సైతం మర్యాద ఇస్తూ కష్టాలు తెలుసుకుంటారనే అభిమానం ప్రజలలో దండిగానే ఉందని తెలుస్తుంది, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్ర రాజకీయాలలో తన వంతు కృషి చెయ్యటం పార్టీపై ఆయనకున్న ప్రేమ తెలుస్తుంది కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన రాబోయే ఎన్నికలలో కల్వకుర్తి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది, ఇప్పటికే పూర్తిస్థాయిలో నియోజకవర్గాన్ని చుట్టూ ముడుతూ ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు,ఈ మేరకు ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని గోలి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు

# ఘనంగా కుంకుమ పూజలు

- పాల్గొన్న సుహాసినిలు



(కోహెడ ప్రసాదరావు)
కరీంనగర్ బొమ్మనపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు వినాయక చవితి పర్వదినమున ప్రతిష్టించిన ఇక్కడి వినాయక విగ్రహం కు నిత్యం పూజాధి కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగాను వైభవంగాను కొనసాగుతున్నాయి. శనివారం రోజున ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజల తో పాటు గౌరీదేవికి కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితుడు డాక్టర్ రామక మోహన్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమంలో సుహాసినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక పరమైన వాతావరణంలో ఉత్సవాలు పండుగ వాతావరణం మురిపిస్తున్నాయి.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరీష్, గ్రామ పెద్దలు లింగారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు కొనసాగుతుండగా మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి వెంకటేష్ గౌడ్





కూకట్పల్లి ఎల్లమ్మ బండ పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శంషిగూడ డివిజన్ల పరిధిలోని పీజేఆర్ నగర్, మొగలమ్మ కాలనీ, జయశంకర్ కాలనీ, సాయి చరణ్ కాలనీ, మాధవినగర్, అనసూయమ్మ మహంకాళి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్, మొగలమ్మ కాలనీ, పీజేఆర్ నగర్ ఫేస్ 1, జయశంకర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, చక్రధరి కాలనీ, తులసి నగర్ 2, సాయి నగర్ వెస్ట్, చంద్రమ్మ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మాసంలో భాగంగా మోరపల్లిలో వివిధ కార్యక్రమాలు



జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల తల్లులు, పోషణ లోపం ఉన్న పిల్లల తల్లుల మధ్య అనుభవాల పంచుకునే సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల పెంపకం, పోషకాహారం, పిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులు తమ అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు సీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, వార్డు సభ్యులు కొక్కుల గణేష్, కుర్మా తిరుపతి, గ్రామ కార్యదర్శి హుమేరా, వైద్యురాలు అనూష, ఆరోగ్య కార్యకర్త శ్రీశైల, ఆరోగ్య కార్యకర్త శిరీష, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం పర్యవేక్షకురాలు లావణ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త హేమలత, గర్భిణీలు, చిన్నారుల

# సేవా పక్వాడ్‌లో విద్యార్థులకు చేయూత

- మల్లపురాజుపల్లి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ కార్యక్రమాల్లో భాగంగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఏపీవో వట్టికోటి రాములు సహకారంతో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ విద్యార్థులకు బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా నాంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ సేవలో నిరంతరం కృషి చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.విద్యార్థులకు అండగా నిలవడం వారిని ప్రోత్సహించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలగోని శ్రీకాంత్ గౌడ్ బోల్గం శేఖర్ పాలగోని ముత్యాలు కలగోని జగన్ పంగ లింగస్వామి చరణ్ గౌడ్ శ్రీను సార్ రాజు సార్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని దర్శించుకున్న దావ వసంత సురేష్



మోరుపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొలువుదీరిన గణనాథుని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పత్తి రెడ్డి మైపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధుయాస్కీ, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట



హైదరాబాద్: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన.. జీవో నం.118 ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల జారీ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత మధుయాస్కీ వర్గాల పరస్పర నినాదాలతో ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ , బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టారు. ధ్రువపత్రాల పంపిణీ

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 20,2026

# పోర్షే కంపెనీలో 4 వేలకు పైగా ఉద్యోగాల కోత!



జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తన అనుబంధ పోర్షేలో భారీగా లేఆఫ్స్ ప్రకటించనుంది. దాదాపు 4 వేలకు పైగా ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు జర్మనీకి చెందిన ఓ వార్తాపత్రిక వెల్లడించింది. ఆర్థిక పరమైన సమస్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది.
పోర్షేలో సుమారు 4,100 మంది ఉద్యోగులను తొలగించాలని ఫోక్స్‌వ్యాగన్ సూపర్‌వైజరీ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. దాదాపు 803.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ.7,715.81 కోట్లు) ఆర్థిక లోటును అధిగమించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సదరు పత్రిక పేర్కొంది. అయితే, జులై నెలలో కంపెనీ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదించిన 9 వేల ఉద్యోగాల కోతలకు ఇవి అదనం అని తెలిపింది. చైనాలో కార్ల విక్రయాలు క్షీణించడం, ఎలక్ట్రిక్ వాహనాల వ్యూహంలో మార్పులు రావడంతో పోర్షే కంపెనీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ తమ వార్షిక లాభాల అంచనాలను కూడా గణనీయంగా తగ్గించుకోవడం గమనార్హం.

# డిస్నీ నూతన సీటీఓగా కరణ్‌దీప్ ఆనంద్



ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ నూతన చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా కరణ్‌దీప్ ఆనంద్‌ను నియమించింది. క్యారక్టర్.ఏఐ సంస్థ సీఈఓగా పనిచేసిన ఆయన అక్టోబర్ 2న నూతన బాధ్యతలు స్వీకరిస్తారని డిస్నీ వెల్లడించింది. సీటీఓతోపాటు కొత్తగా సృష్టించిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గానూ ఆయన కొనసాగుతారని తెలిపింది.
మౌలిక సదుపాయాలు, వినియోగదారుల సాంకేతికత, కృత్రిమ మేధ వంటి భిన్న రంగాల్లో కరణ్‌దీప్‌కు విశేష అనుభవం ఉందని, తమ సీనియర్ నాయకత్వ బృందంలో మరో కీలక సభ్యుడిగా ఉంటారని డిస్నీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, బ్రెక్స్ తదితర సంస్థల్లో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన కరణ్‌దీప్.. బ్యాచిలర్ డిగ్రీని ఐఐటీ హైదరాబాద్ (×××ు ౧ఎ౧వత్ఝుఝు౧)లోనే పూర్తి చేశారు.

# మరోసారి బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె.. ఖాతాదారులకు ఎస్‌బీఐ కీలక అలర్ట్!




బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు యూనియన్లు మరోసారి దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఫీదీఖ) సమ్మె ప్రతిపాదన విషయాన్ని గుర్తు చేసిన ఎస్‌బీఐ.. ఖాతాదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.
సమ్మె కాలంలో అత్యవసర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు తాము అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. ప్రత్యామ్నాయంగా తమ కస్టమర్ సర్వీస్ పాయింట్లనూ వినియోగించుకోవాలని తెలిపింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర డిజిటల్ వేదికలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని తెలిపింది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.
ప్రభుత్వ రంగ బ్యాంకులు విలీనమవుతున్నాయా?నిజమిదే!
వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యూఎఫ్‌బీయూ ఈ నెల 11న సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా స్తంభించాయి. అయితే, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 28 నుంచి మరోసారి ఉద్యోగులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామంటూ ఇప్పటికే బ్యాంకు యూనియన్లు ప్రకటించాయి.



# ఆ పదవి నుంచి మంత్రిని తొలగించండి: ఆర్బీఐ

మహారాష్ట్ర మంత్రి బాబాసాహెబ్ పాటిల్‌తోపాటు మరో ఏడుగురిని లాతూర్ డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ల పదవుల నుంచి తొలగించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు (=దీ×) ఆదేశాలు జారీ చేసింది. పదేళ్ల పదవీకాల పరిమితిని మించిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకుంది. బాబాసాహెబ్ పాటిల్.. ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి చెందిన నేత. బ్యాంకు సభ్యుడు సతీశ్ జాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.
క్రెడిట్ నివేదికలో మాయా రుణం
బ్యాంకింగ్ చట్టాల ప్రకారం.. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల (ఙజజదీం) డైరెక్టర్ల పదవీకాలం గరిష్ఠంగా పదేళ్లు ఉంటుంది. ఈ ఏడాది మేలో సతీశ్ జాదవ్ ఇదే అంశాన్ని లేవనెత్తి.. లాతూర్ డీసీసీ బ్యాంక్‌కు చెందిన ఎనిమిది మంది డైరెక్టర్లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఆర్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే.. ఆర్బీఐ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో.. జూన్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆరు వారాల్లోగా దీనిపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆగస్టు 3న ఆదేశించడంతో.. ఆర్బీఐ ఈమేరకు చర్యలు తీసుకుంది.

# ఇవే నా చివరి ఆసియా గేమ్స్ కావొచ్చు: స్టార్ షట్లర్



భారత స్టార్ షట్లర్ హెచ్.ఎస్. ప్రణయ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా క్రీడలే తనకు చివరివి కావొచ్చని తెలిపాడు. "మరో నాలుగేళ్ల తర్వాత ఇదే స్థాయిలో ఆడుతానో లేదో తెలీదు. బహుశా ఇవే నా చివరి ఆసియా క్రీడలు కావొచ్చు. ప్రస్తుతం శారీరకంగా, మానసికంగా బాగానే ఉన్నా. ఇటీవల వియత్నాం ఓపెన్‌లోనూ కొంతకాలం తర్వాత మంచి ప్రదర్శన చేశాను. గత ఆసియా క్రీడల్లో స్వర్ణాన్ని తృటిలో చేజార్చుకున్నాం. ఈసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకం గెలుస్తామని ఆశిస్తున్నా" అని ప్రణయ్ చెప్పుకొచ్చాడు.
అయితే 2028లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్స్ ఆశలను మాత్రం అతడు వదులుకోలేదు. "ఎల్‌ఏ 2028ఏ నా లక్ష్యం. రాబోయే ఏడాదిన్నర వరకు గట్టిగా ప్రయత్నిస్తా. ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశం ఉందని అనిపిస్తే కొనసాగుతా. లేకపోతే ఆ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటా. కిదాంబి శ్రీకాంత్ కోర్టులో చూపిస్తున్న పట్టుదల నాకు స్ఫూర్తినిస్తోంది. అతన్ని చూస్తుంటే గర్వంగా ఉంది. నేనూ అలా ఆడగలననే నమ్మకం వస్తుంది" అని పేర్కొన్నాడు. డబుల్స్ స్టార్ ఆటగాడు చిరాగ్ శెట్టి (జప్త్రఱతీఝుస్త్ర) మాట్లాడుతూ.. "నిరుడు రజతం సాధించాం. గతాన్ని పక్కనపెట్టి ఈసారి అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తాం. కోర్టులో చెలరేగే పులుల్లా ఆడి.. దేశానికి బంగారు పతకం అందిస్తాం. రాబోయే పది రోజుల కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నాడు.

# ఆసియా గేమ్స్.. మను భాకర్ భావోద్వేగం




ఆసియా గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల వేళ భారత్ షూటర్ మను భాకర్ భావోద్వేగానికి గురయ్యింది. ఇటీవల మృతి చెందిన తన కోచ్ జస్పాల్ రాణా లేని లోటు కనిపిస్తోందంటూ కన్నీరు పెట్టుకుంది. ప్రారంభోత్స వేడుకల్లో భాగంగా కబడ్డీ స్టార్ పవన్ షెహ్రావత్‌తో కలిసి భారత జట్టుకు పతాకధారిగా వ్యవహరించిన మను భాకర్.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడింది. "ఇలాంటి ప్రఖ్యాత ఈవెంట్ జరుగుతున్న వేళ.. జస్పాల్ సార్ లేకపోవడం బాధగా ఉంది.ఈ రోజంతా చాలా భారంగా గడిచింది. నా జీవితంలో ఆయన లేని లోటు పూడ్చలేనిది" అని తెలిపింది.
ఆసియా గేమ్స్ ప్రారంభోత్సవం.. ఫొటోలు
ఈ ఏడాది జూన్‌లో జస్పాల్ రాణా కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో భాగంగా జర్మనీ నుంచి భారత్‌కు తిరిగివస్తుండగా రాణా అనారోగ్యానికి గురయ్యారు. విమానం దిగిన వెంటనే ఆయన్ను దిల్లీలోని ఆసుపత్రిలో చేర్చగా..చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్యాలు గెలిచిన మను బాకర్‌కు రాణా వ్యక్తిగత కోచ్‌గా వ్యవహరించారు. కాగా, మను భాకర్ ఆసియా క్రీడల్లో పాల్గొనడం ఇది మూడోసారి. 2022 ఆసియా క్రీడల్లో 25 మీటర్ల పిస్టల్ టీమ్ విభాగంలో ఈషా సింగ్, రిథమ్ సాంగ్వాన్‌తో కలిసి బంగారు పతకం సాధించింది. తాజా గేమ్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, 25 మీటర్ల పిస్టల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్స్‌లో బరిలోకి దిగేందుకు సిద్ధమైంది.

# వైజాగ్‌పై అమరావతి ఈ ఛాంపియన్స్ విజయం

**అమరావతి: మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (బౌు్రాూ) తొలి సీజన్ ప్రారంభం అయింది. మంగళగరి స్టేడియంలో అమరావతి ఈ ఛాంపియన్స్, వైజాగ్ ఫైర్ బర్డ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వైజాగ్ ఫైర్ బర్డ్స్‌పై అమరావతి ఈ ఛాంపియన్స్ జట్టు 17 పరుగుల తేడాతో నెగ్గింది. తొలుత అమరావతి ఈ ఛాంపియన్స్ 20 ఓవర్లలో 163/4 పరుగులు చేసింది. ఆ జట్టులో రంగలక్ష్మి (102) శతకంతో చెలరేగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వైజాగ్ 146/6 స్కోరుకే పరిమితమైంది.**



# ఓల్డ్ ఆల్వాల్ నుంచి ఇంగ్లాండ్ క్రికెట్‌లో నంబర్ వన్ వరకు!

**34 వికెట్లతో సూర్య పూడిపెద్ది ఘనత**

ఓల్డ్ ఆల్వాల్‌కు చెందిన శ్రీ సూర్య పూడిపెద్ది తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో ఇంగ్లాండ్ క్రికెట్‌లో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతిష్ఠాత్మక నార్త్ స్టాఫోర్డ్‌షైర్ -- సౌత్ చెషైర్ ప్రీమియర్ లీగ్లో ఈ సీజన్‌లో 34 వికెట్లతో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం విశేష ఘనతగా నిలిచింది.

సూర్య పూడిపెద్ది, డాక్టర్ పి.వి.ఎల్. ప్రియాంక గారి భర్త, పేరి కుటుంబానికి అల్లుడిగా ఉండటంతో పాటు, శ్రీ అయ్యాగారి వాసు గారి మేనల్లుడు కూడా. కుటుంబానికి గర్వకారణంగా నిలుస్తూ, తన క్రీడా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకోవడం కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.

### 34 వికెట్లతో అగ్రస్థానం

ఈ సీజన్‌లో సూర్య మొత్తం 120 ఓవర్లు బౌలింగ్ చేసి 22 మెయిడిన్ ఓవర్లు వేశారు. మొత్తం 34 వికెట్లు పడగొట్టి బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

ఆయన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 6 వికెట్లు 38 పరుగులు. అంతేకాకుండా ఒక మ్యాచ్‌లో ఐదు వికెట్లు సాధించే ఘనతను రెండుసార్లు నమోదు చేశారు. సూర్య బౌలింగ్‌లో ఓవర్‌కు సగటున 3.67 పరుగులు మాత్రమే ఇచ్చారు. బౌలింగ్ సగటు 12.94గా నమోదైంది. ముఖ్యంగా రెండో స్థానంలో ఉన్న బౌలర్ కంటే 8 వికెట్లు ఎక్కువగా సాధించడం ఆయన అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనంగా నిలిచింది.

క్రికెట్‌లో ఒక బౌలర్ విజయాన్ని కేవలం వికెట్ల సంఖ్యతో మాత్రమే కొలవలేం. నిరంతర ప్రదర్శన, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఓర్పు, పట్టుదల, సరైన ప్రదేశంలో బంతిని సంధించే సామర్థ్యం, జట్టు కోసం ఆడే తత్వం వంటి అనేక అంశాలు ఒక ఆటగాడి విజయానికి కారణమవుతాయి. సూర్య ప్రదర్శనలో ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### ఘనమైన క్రికెట్ చరిత్రలో సూర్యకు గుర్తింపు

స్టాఫోర్డ్‌షైర్ క్రికెట్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అనేకమంది ప్రతిభావంతులైన క్రికెటర్లు ఈ ప్రాంత క్రికెట్‌తో అనుబంధం



కలిగి ఉన్నారు. భారత క్రికెట్ దిగ్గజం దిలీప్ వెంగ్‌సర్కార్‌తో పాటు ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు ప్రముఖ క్రికెటర్లు, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు ఈ క్రికెట్ సంప్రదాయంలో భాగమయ్యారు.

అలాంటి చారిత్రక క్రికెట్ వాతావరణంలో మన సూర్య నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం ప్రత్యేకమైన గర్వకారణం.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి తన క్రికెట్ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో అగ్రస్థానానికి చేరుకోవడం సూర్య ప్రతిభకు నిదర్శనం. ప్రతిభకు భౌగోళిక సరిహద్దులు ఉండవని ఆయన విజయ ప్రయాణం మరోసారి నిరూపిస్తోంది.

### కృషి, పట్టుదలే విజయానికి పునాది

సూర్య సాధించిన ఈ విజయం ఒక్కరోజులో వచ్చినది కాదు. దీని వెనుక ఎన్నో గంటల సాధన, నిరంతర శ్రమ, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆటపై ప్రేమ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, తన సామర్థ్యంపై నమ్మకం ఉన్నాయి.

ఒక క్రీడాకారుడు తన ప్రతిభను విదేశీ క్రికెట్ వాతావరణంలో నిరూపించుకోవడం అంత సులభమైన విషయం కాదు. కొత్త వాతావరణం, భిన్నమైన క్రికెట్ పరిస్థితులు, గట్టి పోటీని ఎదుర్కొంటూ తన బౌలింగ్‌తో అగ్రస్థానాన్ని సాధించడం సూర్యకు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువచ్చింది.

### కుటుంబానికి గర్వకారణం

సూర్య సాధించిన ఈ ఘనతపై కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక క్రికెట్ లీగ్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలవడం స్థానికంగా కూడా గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నారు.

"సూర్యా... ఇది నీ ప్రయాణానికి ముగింపు కాదు; మరిన్ని విజయాలకు ఇది ఒక అందమైన ప్రారంభం. నీ ప్రతిభ మరింత ఉన్నత స్థాయికి చేరి, భవిష్యత్తులో మరెన్నో వికెట్లు, మరెన్నో రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఓల్డ్ ఆల్వాల్ నుంచి ప్రారంభమైన ఈ విజయ ప్రయాణం ఇంగ్లాండ్‌లో నంబర్ వన్ బౌలర్ స్థాయికి చేరడం నిజంగా స్ఫూర్తిదాయకం. భవిష్యత్తులో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబానికి, ఓల్డ్ ఆల్వాల్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.

హృదయపూర్వక అభినందనలు సూర్య

నీ బౌలింగ్ విజయ పరంపర కొనసాగాలి... మరిన్ని ఘనతలు సాధించాలి... మనందరికీ మరింత గర్వకారణంగా నిలవాలి!

# యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ

**ఏవియేషన్ శిక్షణకు టీజీఎస్ఏఏతో సాంకేతిక విద్యాశాఖ కీలక ఒప్పందం.**

రాష్ట్రంలోని యువతకు విమానయాన రంగంలో నాణ్యమైన సాంకేతిక, ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ పాత ఎయిర్ పోర్ట్ లోని తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ (౧+ూాూా)తో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకుంది. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డా.కె.కేశవరావు సమక్షంలో శనివారం కీలక ఒప్పందం జరిగింది. కాలేజియేట్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎంఈ శిక్షణకు పరిశ్రమ ఆధారిత అనుభవం: ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్ రామంతాపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీచీ+ూ)లో నిర్వహించే మూడేళ్ల ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్(ూవీజు) ట్రైనింగ్ డిప్లొమా ప్రోగ్రామ్ కు మరింత ప్రాక్టికల్, పరిశ్రమ ఆధారిత శిక్షణ అందుబాటులోకి రానుంది. విద్యార్థులకు సైద్ధాంతిక విద్యతో పాటు ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, విమానాల పరిచయం, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్‌పై శిక్షణ, చివరి ఏడాదిలో పరిశ్రమ ఆధారిత ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్ కల్పించనున్నారు.

2,100 గంటల ప్రాక్టికల్ శిక్షణ: మొదటి రెండు సంవత్సరాల్లో జెఎన్జీపీ /టీజీసా ఆధ్వర్యంలో థియరీ, ల్యాబొరేటరీ ప్రాక్టికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యామిలియరైజేషన్,



సిస్టమ్స్ ట్రైనింగ్ అందిస్తారు. చివరి ఏడాదిలో టీజీసాలో ఒక సంవత్సరం పాటు 2,100 గంటల ప్రాక్టికల్ వర్క్ ఎక్స్ పీరియన్స్/ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అందించడం ఈ వీశీఖలోని ప్రధాన ప్రత్యేకత.

విమానయాన పరిశ్రమతో ప్రత్యక్ష అనుసంధానం:

టీజీసా అనుభవజ్ఞులైన శిక్షకులను అందించడంతో పాటు, ప్రాక్టికల్ ల్యాబొరేటరీ సౌకర్యాలు, ప్రత్యేక విమానాల యాక్సెస్, విమాన నిర్వహణపై ప్రాక్టికల్ ఎక్స్ పోజర్, మెయింటెనెన్స్ ఏరియాలో పని అనుభవాన్ని అందించనుంది. దీంతో విద్యార్థులకు ఎయిర్‌లైన్స్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లు, వీ=ాలు, ఏరోనాటికల్ తయారీ, ఏరోస్పేస్ రంగాలపై ప్రత్యక్ష అవగాహన, పరిశ్రమ అనుభవం పొందే అవకాశం ఏర్పడుతుంది.

ఏవియేషన్ సేఫ్టీకి ప్రాధాన్యత: విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులకు తప్పనిసరి సేఫ్టీ అండ్ సెక్యూరిటీ బ్రీఫింగ్స్ నిర్వహించడంతో పాటు ఏఏఐ , బీసీఏఎస్ సంబంధిత నిబంధనలను పాటించేలా శిక్షణ అందించనున్నారు. నైపుణ్యంతో కూడిన యువతకు బలమైన పునాది: ఈ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ సాంకేతిక విద్యా వ్యవస్థను విమానయాన పరిశ్రమ అవసరాలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుంది. విద్యార్థులు తరగతి గది పరిజ్ఞానంతో పాటు వాస్తవ విమాన నిర్వహణ వాతావరణంలో ప్రాక్టికల్ అనుభవాన్ని పొందే అవకాశం ఉంటుంది. నిర్దేశిత శిక్షణ గంటలను పూర్తి చేసి, 90 శాతం హాజరు, అవసరమైన పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ జారీ చేయనున్నారు.

ఐదేళ్ల పాటు అమల్లో ఎంఓయూ మౌ

ఈ అవగాహన ఒప్పందం సంతకం చేసిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఒప్పందాన్ని పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. తెలంగాణ యువతకు విమానయాన రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఈ


# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

**సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత**
**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ**
**త్వరలో కరువు మండలాల ప్రకటన**
**రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### 513 మండలాల్లో కరువు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై



క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

### ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ూావీఖా) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

### తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలి..**
**ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**అత్యవసర పరిస్థితులకు వేగంగా స్పందించాలి: సీఎస్ సంజయ్ జాజు**

సెప్టెంబర్ 19: రాష్ట్రంలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, పోలీస్ కమిషనరేట్ల ఉన్నతాధికారులతో వర్షాల నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.

వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైనేజీలను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే వేగంగా స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమాచారం ప్రకారం, భారీ వర్షాల నేపథ్యంలో రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు/ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 కిలోమీటర్ల వరకు ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అన్ని విభాగాలు

# నాచారంలో ఆకట్టుకుంటున్న పర్యావరణహిత గణనాథుడు..

**ఇస్తారాకు కప్పులతో 15 అడుగుల వినాయకుడు..**



వినాయక చవితి సందర్భంగా నాచారం పరిధిలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. బాబానగర్‌లోని సూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన పర్యావరణహిత వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేసి ప్రతిష్ఠించారు. సుమారు వెయ్యి ఇస్తారాకు కప్పులతో రూపొందించిన ఈ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా కళాకారుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా తామే స్వయంగా పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో పేపర్ స్ట్రాలు, రూబిక్స్ క్యూబ్స్, చెక్క స్టిక్స్, మట్టి ప్రమిదలు, పేపర్ టీ కప్పులు, బిస్కెట్ కోన్స్, దారం, న్యూస్ పేపర్లతో వినూత్న విగ్రహాలను రూపొందించినట్లు చెప్పారు. చంద్రయాన్ స్ఫూర్తితోనూ ప్రత్యేక థీమ్‌తో విగ్రహాన్ని తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల అనంతరం పర్యావరణహిత పద్ధతిలో వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మల్లాపూర్ లో వైభవంగా వినాయక చవితి వేడుకలు..





మల్లాపూర్ పరిధిలోని ఏకదంతా వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో, అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ నేతృత్వంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొలి రోజు నుంచే స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులు గణనాథుడిని దర్శించుకుంటున్నారు. వేడుకల్లో భాగంగా మండప ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి మల్లాపూర్ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అచ్చగొని దినేష్ గౌడ్ మాట్లాడుతూ, లంబోదరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులందరూ కలసికట్టుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. మండప ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక గీతాలతో మారుమోగుతోంది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భరత్, సందీప్, చరణ్, పృథ్వి, నీలేష్, సునీల్, ఆశిష్, అంచల్, వెంకటేష్, లక్కీతో పాటు పలువురు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులను మోసం చేసిన బీఆర్ఎస్: హెచ్ఆర్ మోహన్..

**దళితులకు రాజకీయ, సామాజిక గౌరవం కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీఆర్ఎస్ మోసం చేసిందని టీపీసీసీ అధికార ప్రతినిధి హెచ్ఆర్ మోహన్ ఆరోపించారు. నాచారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో డిప్యూటీ సీఎం, మంత్రి పదవుల విషయంలో రాజయ్య, కడియం శ్రీహరి తదితర దళిత నేతలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు రాజకీయంగా ప్రాధాన్యత లభిస్తోందని హెచ్ఆర్

